ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 27.03.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశీయ వినియోగానికి ఉద్దేశించిన పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం పడి రూపాయల మేరకు తగ్గించింది.
2. పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమీక్షా సమావేశం జరుపుతారు.
3. ఖరీఫ్ సీజన్ కు దేశంలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపి నడ్డా చెప్పారు.
4. అయోధ్య తో సహా దేశవ్యాప్తంగా ఈరోజు రామలయాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు.

-------------------------------

**EXCISE DUTY-REDUCE**

గృహ అవసరాల (దేశీయ) వినియోగం కోసం పెట్రోల్ డీజిల్ పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం లీటరుకు పది రూపాయల చొప్పున తగ్గించింది. పశ్చిమాసియా సంక్షోభం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. పెరుగుతున్న ధరల నుండి వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు ఈ చర్య ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. దేశీయ వినియోగానికి ఈ ఉత్పత్తులు తగినంతగా అందుబాటులో ఉండేలా చూసేందుకు, డీజిల్ ఎగుమతులపై లీటరుకు 21.5 రూపాయలు విమాన ఇంధనం (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్) ఎగుమతులపై లీటరుకు 29.5 రూపాయల చొప్పున సుంకాలను విధించినట్లు ఆమె వెల్లడించారు. అవసరమైన వస్తువుల సరఫరాలో వచ్చే మార్పులు ధరల హెచ్చుతగ్గుల నుండి పౌరులను రక్షించేలా

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం ఎల్లప్పుడూ చర్యలు తీసుకుంటుందని ఆర్థిక మంత్రి ఉద్ఘాటించారు.

**NSD**

------------------------

**RIJIJU-EXCISE DUTY**

సామాన్య భారతీయ పౌరులు తమ రోజువారీ జీవితంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడటమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రథమ ప్రాధాన్యత అని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. పార్లమెంట్ ఆవరణలో ఈ ఉదయం మీడియాతో మాట్లాడిన రిజిజు, పెట్రోల్ డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించే చర్య అపూర్వమైనదని పేర్కొన్నారు. ప్రజల ప్రతినిధులుగా పార్లమెంటు సభ్యులు కూడా ఈ చర్యను స్వాగతించాలని ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలియజేయాలని ఆయన అన్నారు.

**BYTE- KIREN RIJIJU**

**NSD**

------------------------

**GOYAL-EXCISE DUTY**

పెట్రోల్, డీజిల్‌లపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలన్న నిర్ణయం, 140 కోట్ల మంది భారతీయులను అంతర్జాతీయ అనిశ్చితి నుండి రక్షించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న ఒక సాహసోపేతమైన చర్య అని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అభివర్ణించారు. పశ్చిమాసియా సంక్షోభం అంతర్జాతీయ ఇంధన మార్కెట్లలో అలజడి సృష్టిస్తున్నప్పటికీ, పెట్రోల్ డీజిల్‌లపై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు 10 రూపాయల చొప్పున తగ్గించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నేరుగా ధరల ఉపశమనాన్ని చేకూర్చిందని గోయల్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

**NSD**

------------------------

## PM – VIDEO CONFFERENCE

పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఘర్షణల నేపథ్యం లో దేశ సంసిద్ధత, ప్రణాళికలను సమీక్షించడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఈ సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ లో సంభాషిస్తారు. ఈ సమావేశం ద్వారా టీం ఇండియా స్ఫూర్తితో సమన్వయ ప్రయత్నాలు జరిగేలా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నారు. త్వరలో ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో, ఎన్నికల నియమావళి అమలులో ఉండడంతో, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల మినహా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశానికి హాజరవుతారు. పశ్చిమ ఆసియా ఉద్రిక్తల గురించి, ప్రధానమంత్రి అంతకుముందు పార్లమెంటు ఉభయ సభల్లో మన దేశ వైఖరిని ప్రకటించారు. పెట్రోల్, డీజిల్, నూనె, గ్యాస్, ఎరువుల సరఫరాకు అంతరాయలు లేకుండా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రధానమంత్రి తెలిపారు.

**NSD**

-------------------------

## LOK SABHA-GENERIC MEDICINES

మన దేశం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 శాతం జెనరిక్ మందులను సరఫరా చేస్తోందని, ఇది ప్రపంచవ్యాప్తంగా అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించడంలో దేశం పెరుగుతున్న పాత్రను ప్రతిబింబిస్తోందని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి సమాధానమిస్తూ, 'ప్రపంచపు ఫార్మసీ'గా (Pharmacy of the world) జెనరిక్ మందుల అతిపెద్ద తయారీదారుగా, ఎగుమతిదారుగా మన దేశం కొనసాగుతోందని చెప్పారు. సాధారణ పౌరులకు వైద్యానికయ్యే ఖర్చును తగ్గించడానికి దేశంలో జెనరిక్ మందుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ఏకకాలంలో కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రైవేట్ వైద్యులు జెనరిక్ మందులను మాత్రమే prescribe చేసేలా ఆదేశించవచ్చా అన్న అంశంపై మంత్రి స్పందిస్తూ, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, 2000 ప్రకారం నమోదిత వైద్యులందరూ తప్పనిసరిగా జెనరిక్ మందులనే ప్రిస్క్రైబ్ చేయాలని హేతుబద్ధమైన ప్రిస్క్రిప్షన్ పద్ధతులను

అనుసరించాలని స్పష్టం చేశారు.

**NSD**

**-------------------------**

**LS – FERTILIZER**

గత పదేళ్లలో దేశంలో దేశీయ యూరియా ఉత్పత్తి 230 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 315 లక్షల మెట్రిక్ టన్నులకు గణనీయంగా పెరిగిందని ప్రభుత్వం తెలిపింది. ఈరోజు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఉత్పత్తిని పెంచడానికి 2014 నుండి గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌని, రామగుండం పనాగఢ్ సహా వివిధ ప్రాంతాలలో పలు కొత్త ఎరువుల కర్మాగారాలను ఏర్పాటు చేసినట్లు కేంద్ర రసాయనాలు ఎరువుల శాఖ మంత్రి జె.పి. నడ్డా తెలిపారు. స్థిరమైన దిగుమతులను నిర్ధారించడానికి జోర్డాన్, మొరాకో, సౌదీ అరేబియా ఒమన్ వంటి వివిధ దేశాలతో దీర్ఘకాలిక ఒప్పందాల ద్వారా భారతదేశం తన ఎరువుల సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తోందని ఆయన చెప్పారు. ఖరీఫ్ సీజన్‌కు దేశంలో తగినంత ఎరువులు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి పేర్కొన్నారు. యూరియా సమతూకమైన వినియోగానికి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుందని నడ్డా తెలిపారు.

**NSD**

**-------------------------**

**UP - RAM NAVAMI**

అయోధ్య రామాజన్మభూమితో సహా దేశవ్యాప్తంగా రామాలయాల్లో ఈ రోజు శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. రామ జన్మభూమి ఆలయంలో సూర్య స్నానం (సూర్య తిలకం) కార్యక్రమం కొద్ది సేపటి క్రితం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దూరదర్శన్ ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. రామ నవమి వేడుకల కోసం వేలాది మంది భక్తులు అయోధ్యకు చేరుకున్నారు. వివిధ దేవాలయాల్లో శ్రీరాముడిని దర్శించుకోవడానికి ముందు భక్తులు సరయూ నదిలో 'రామ్ కీ పైడి' వద్ద పవిత్ర స్నానాలు ఆచరించారు. శ్రీరాముడి జన్మదిన వేడుకల కోసం అయోధ్యలోని 5,000 కంటే ఎక్కువ దేవాలయాలను ఎంతో ఘనంగా అలంకరించారు. శ్రీరామ

జన్మభూమి ఆలయంలో ఉదయం శ్రీరామునికి అభిషేకం జరిగిన తర్వాత, సరిగ్గా మధ్యాహ్నం 12:00 గంటలకు గర్భగుడిలో సూర్య తిలకం కార్యక్రమం జరిగింది. ఆ సమయంలో దాదాపు నాలుగు నిమిషాల పాటు సూర్యకాంతి కిరణాలు నేరుగా స్వామివారి నుదుటిపై ప్రసరించి, ఒక దివ్యమైన  దృశ్యం ఆవిష్కృతం అయింది. ఆ తర్వాత స్వామివారికి 56 రకాల నైవేద్యాలను (ఛప్పన్ భోగ్) సమరపించారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో ఒక 'ఫూల్ బంగ్లా' (పూల అలంకరణ)ను సిద్ధం చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఈ తెల్లవారుజాము నుండి అర్థరాత్రి వరకు ఆలయాన్ని దర్శనాల కోసం తెరిచి ఉంచుతున్నారు. ఈరోజు సాయంత్రం చిత్రకూట్‌లోని మందాకిని నదీ తీరంలో రామ నవమి మహా వేడుకల్లో భాగంగా సుమారు 22 లక్షల దీపాలను వెలిగించనున్నారు. దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రంలో లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో దశరథ రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. దీని కంటే ముందు ఉదయం 10.30 గంటలకు కళ్యాణ మూర్తులకు ప్రత్యేకంగా అలంకరణ చేసిన మిథిలా మండపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం అశేష భక్తజన సందోహం మధ్య వేదమంత్రోచ్చారణల నడుమ కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. కళ్యాణ క్రతువులో భాగంగా స్వామి వారికి తెలంగాణ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

**NSD**

-------------------------

**PURI-LOCKDOWN RUMOUR**

దేశం లో లాక్ డౌన్ విధించడం పై వస్తున్న పుకార్లు అబద్ధమని, ప్రభుత్వం వద్ద అటువంటి ప్రతిపాదన ఏది లేదని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రి హారదీప్ సింగ్ పూరీ స్పష్టం చేశారు. సంక్షోభంలో ఉన్న ప్రపంచ పరిస్థితుల్ దృష్ట్యా ఇంధనం, సప్లయ్ చైన్లు, నిత్యావసర సరుకుల తాజా పరిస్తుతల్ని ప్రభుత్వం నిరంతరం, నిశితంగా గమణిస్తున్నట్లు మంత్రి సమాజిక మధ్యమ వేదికగా తెలిపారు. చమురు, ఇంధనం,  ఇతర కీలక సరఫరాలకు అంతరాయం లేకుండా ప్రజలకు లభించేలా అన్నీ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

సంక్షోభ పరిస్థితుల్లో భారత్ సంసిద్ధతకు ఇది నిర్వచనమని అన్నారు.

**NSD**

**------------------------**

**IMD – WEATHER**

హిమాలయ ప్రాంతాలైన పశ్చిమ బెంగాల్, అస్సాం, మేఘాలయ, సిక్కింలలో ఈరోజు భారీ వర్షాలు కూరుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. బీహార్, జార్ఖండ్, ఒడిషా, తెలంగాణ, ఉత్తరాఖండ్ లో రేపు ఉరుములు, మెరుపులతో, కూడిన ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ  అంచనా వేసింది.

**NSD**

**------------------------**

**BISHAL DP-I 27-03-2026**

**EXCISE DUTY-REDUCE**

The Central government has reduced the central excise duty on Petrol and Diesel by 10 rupees per liter each for domestic consumption. In a social media post, Union Finance Minister Nirmala Sitharaman said that the decision has been taken in view of the West Asia crisis. The Minister said that this move will provide protection to consumers from rise in prices.

She further noted that duties have been imposed on exports of Diesel at 21.5 per litre and on Aviation Turbine Fuel at 29.5 rupees per litre which will ensure adequate availability of these products for domestic consumption. The Finance Minister underlined that the government, under the leadership of Prime Minister Narendra Modi has always ensured that citizens are protected from vagaries of supply and costs of essential goods.

**SAKLEN/1044HRS**

**BISHAL::ABHISHEK DPP 27-03-2026**

**RIJIJU-EXCISE DUTY**

Union Parliamentary Affairs Minister Kiren Rijiju today said that the primary concern of Prime Minister Narendra Modi is to ensure that common Indian citizens do not face difficulties in their daily lives. Speaking to the

media at Parliament Premises, Mr Rijiju called the move to reduce excise duty on petrol and diesel unprecedented. He said that Members of Parliament, as representatives of the people, are also expected to welcome and thank the Prime Minister for this step.

**BYTE- KIREN RIJIJU (NSD WHATSAPP GROUP)**

**AKSHIT/MAIL 1121 HRS**

**PM – VIDEO CONFFERENCE**

Prime Minister Narendra Modi will interact with the Chief Ministers of all the State through video conferencing this evening on the West Asia conflict to review state preparedness and plans. Source said, the meeting will focus on ensuring coordinated efforts in the spirit of Team India. However the chief ministers of election-bound states will not be part of this meeting due to the Model Code of Conduct. Earlier Prime Minister Modi had made a statement in both the Houses of parliament over the ongoing conflict in West Asia and explained India's position on the issue. Mr Modi had said that the government is ensuring smooth supplies of petrol, diesel, oil, gas and fertilizers. He had informed the House that India has expanded its energy import sources from 27 countries to 41 countries over the past 11 years, thereby reducing dependence on any single region.

**PURI-LOCKDOWN RUMOUR**

Union Minister for Petroleum and Natural Gas Hardeep Singh Puri today clarified that the rumours of a lockdown in India are completely false and there is no such proposal under consideration by the Government. In a social media post, Mr Puri noted that as the global situation remains in flux, the government is closely monitoring developments across energy, supply chains, and essential commodities on a real-time basis. He assured that all necessary steps are being taken to ensure uninterrupted availability of fuel, energy, and other critical supplies for the citizens, asserting that India is prepared to handle emerging challenges. He further added that the country has consistently demonstrated resilience in the face of global uncertainties, and will continue to act in a timely, proactive, and coordinated manner. He urged everyone to remain calm, responsible, and united.

**BISHAL::ABHISHEK DPP 27-03-2026**

**LOK SABHA-GENERIC MEDICINES**

Union Minister of State for Health and Family Welfare, Anupriya Patel has said that India currently supplies nearly 30 percent of the generic medicines globally, which reflects the country's growing role in affordable healthcare worldwide.

Replying during the question hour in Lok Sabha, the Minister said India remains the pharmacy of the world and the largest manufacturer and exporter of generic medicines.

The minister said the government is simultaneously working to increase the use of generic medicines within India so that the out-of-pocket expenditure of ordinary citizens can be reduced.

Addressing concerns over whether private doctors can be directed to prescribe generic medicines, the Minister said that under the Indian Medical Council, Regulations, 2000, all registered medical practitioners are required to prescribe generic medicines and follow rational prescription practices.

She said that the government has put in place a clear rule requiring doctors to prescribe generic medicines, and is also working with state governments to ensure stronger compliance in public health facilities.

The Minister said the Centre is in continuous engagement with states on the issue and is pushing for wider adoption of generic prescriptions in both central and state-run hospitals to reduce the financial burden on patients.

**S/B- Anupriya Patel**

The Minister further said that under the New Drugs and Clinical Trials Rules, 2019, any new drug must establish bioavailability and bioequivalence with the innovator drug before receiving approval and must ensure that generic alternatives meet scientific and regulatory benchmarks.

Highlighting the government's regulatory oversight, the minister said drug quality is routinely monitored through market surveillance.

The Minister informed the House that the government remains committed to ensuring that all medicines available to Indian citizens meet prescribed standards and to promote healthcare more affordable.

**SANJEEV/ MAIL 1139 HRS**

**BISHAL::ABHISHEK DPP 27-03-2026**

**LS - FERTILIZER**

The government has said that the domestic urea production in the country has significantly increased from 230 lakh metric tonnes to 315 lakh metric tonnes over the past decade. Replying to supplementaries during Question Hour in the Lok Sabha today, Union Minister for Chemicals and Fertilizers J P Nadda said that several new fertiliser plants have been established in various places including Gorakhpur, Sindri, Barauni, Ramagundam and Panagarh since 2014 to boost production. He said, India is strengthening its fertiliser supply chain through long-term agreements with various countries such as Jordan, Morocco, Saudi Arabia, and Oman to ensure steady imports.

**(Byte - J P Nadda)**

The Minister said, there is enough fertilizer in the country for the Kharif season and farmers should not be worried. He said, the government is also looking for diversification and new markets from where it can get raw materials.

Mr Nadda said that the government has taken several steps for a balanced use of Urea and to reduce import dependence. He said, that soil test-based fertilisation is being actively promoted through the Soil Health Card scheme. The Minister said that around 24 crore Soil Health Cards have been distributed to farmers, enabling them to understand the specific nutrient requirements of their soil and crops.

**(Byte - J P Nadda)**

**<><>DIPENDRA/ANUPAM/ MAIL 1150 HRS**

**BISHAL DP-I 27-03-2026**

**GOYAL-EXCISE DUTY**

Union Commerce and Industry Minister Piyush Goyal has termed the decision for slashing excise duty on Petrol and diesel, a decisive move by Prime Minister Narendra Modi to shield 140 crore Indians from global turbulence. In a social media post, Mr Goyal said that despite the West Asia crisis causing ripples in global energy markets, the Centre has ensured direct price relief by reducing excise duty on petrol and diesel by 10 rupees per litre respectively. He added that by prioritising domestic supply through strategic export duties on diesel and Aviation Turbine Fuel, the

Government is ensuring that India's growth engine remains unhindered. The Minister further noted that the decision is a testament to the Narendra Modi Government's unwavering commitment to making 'Ease of Living' a reality for every household. He said that no matter the global challenge, the interests of common citizens always come first.

**SAKLEN/1122HRS**

**IMD - WEATHER**

The India Meteorological Department has forecast heavy rainfall over Sub-Himalayan West Bengal, Assam, Meghalaya and Sikkim for today.The weather agency has predicted thunderstorms, lightning and gusty winds over Bihar, Jharkhand, Odisha, Telangana and Uttarakhand till tomorrow.